నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మెదక్

ఆదివారం 5 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 5, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

# మురిసిన కోనాయిపల్లి

- కదిలివచ్చిన ఊరు
- సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు
- మంగళ హారతులు ఇచ్చి.. నుదుటిన తిలకం దిద్దిన మహిళలు
- గులాబీపూల వర్షం కురిపించిన బీఆర్‌ఎస్ శ్రేణులు
- జనసంద్రంగా మారిన ఆలయ పరిసరాలు
- దేశ్‌కీ నేత సీఎం కేసీఆర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు
- హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ ప్లకార్డుల ప్రదర్శన
- గ్రామస్తులకు అభివాదం చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

మధ్య పేజీల్లో..




కోనాయిపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

## ముఖ్యమంత్రి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం

కోనాయిపల్లి ప్రజలు మురిసిపోయారు. తమ ప్రాంత ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామానికి రావడంతో ఆనందానికి లోనయ్యారు. నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో శనివారం పండుగ వాతావరణం ఏర్పడింది. తనకు ఎంతో ఇష్టమైన, అచ్చొచ్చిన కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రి తన్నీరు హరీశ్‌రావు, నాయకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం ఆలయంలో పూజలు చేయడానికి రావడంతో ఆ ప్రాంతమంతా జనసంద్రమైంది. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివచ్చారు. గ్రామ మహిళలు మంగళహారతులు పట్టి.. నుదుటిన తిలకం దిద్ది.. పూలుచల్లి అభిమాన నేతకు ఘన స్వాగతం పలికి ఆత్మీయతను పంచారు. పూజల అనంతరం సీఎం కేసీఆర్ మహిళల వద్దకు వచ్చి అభివాదం చేయడంతో వారంతా సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణుల వద్దకు వచ్చి అభివాదం చేసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆనందానికి లోనయ్యారు. పార్టీ శ్రేణులు పోటీపడి సీఎం కేసీఆర్‌తో కరచాలనం చేయగా.. వారందరికీ సీఎం షేక్‌హ్యాండ్ ఇచ్చారు. దేశ్‌కీ నేత సీఎం కేసీఆర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. – సిద్దిపేట అర్బన్ /నంగునూరు, నవంబర్ 4

# సునీతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### ముస్లిం మైనార్టీలంతా మద్దతుగా నిలవాలి

- కాంగ్రెస్ పాలనలో హిందూ ముస్లింలకు మధ్య గొడవలు
- సీఎం కేసీఆర్ పాలనలో సోదరా భావం
- షాదీముబారక్ కింద రూ.2400 కోట్లు అందజేత
- కేసీఆర్ లాంటి నాయకుడు దేశంలో లేరు
- రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

మధ్య పేజీల్లో..

నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి ముస్లిం మైనార్టీలు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్‌తోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేశారన్నారు. 50 వేల మెజార్టీతో సునీతారెడ్డిని గెలిపించుకుంటామని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి భరోసా ఇచ్చారు – నర్సాపూర్, నవంబర్4



నర్సాపూర్‌లో మాట్లాడుతున్న హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

# కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాట్లు పూర్తిచేయాలి

- నామినేషన్ పత్రాల్లో చెక్‌లిస్టును సరిచూసుకోవాలి
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా
- ఎస్పీతో కలిసి మెదక్, నర్సాపూర్ కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

2



కౌంటింగ్ కేంద్రాలన్నీ పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా

# రెండో రోజు ఒకే నామినేషన్

- మెదక్‌లో స్వతంత్ర అభ్యర్థి నామినేషన్
- నర్సాపూర్‌లో నీల్

2



గొల్పర్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

# అభివృద్ధిని చూసి ఓటేయండి

- బీఆర్‌ఎస్‌పాలనలో ప్రతి పల్లెకు రోడ్డుసౌకర్యం కల్పించింది కేసీఆర్ సర్కారే
- ప్రతిపక్షాలను నమ్మితే నట్టేట మునుగుడే
- గిరిజన తండాలను పంచాయతీలుగా చేశాం..
- అవగాహన లేకుండా మాట్లాడుతున్న రోహిత్
- బీఆర్‌ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- ప్రచారంలో అడుగడుగునా జన నీరాజనం
- రామాయంపేట మండలంలో ప్రచారం

8

అభివృద్ధిని చూసి ఓటేయాలని, మీకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రామాయంపేట బల్దియాలోని కోమటిపల్లి, రామాయంపేట గిరిజన తండా, కోమటిపల్లి గిరిజన తండాతోపాటు గోల్పర్తి గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మొదటగా గొల్పరి గ్రామానికి రావడంతోనే వేలాదిగి జనం వచ్చి పద్మాదేవేందర్‌రెడ్డి జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్కడకు వచ్చిన వారంతా మేమంతా పద్మక్క మనుషులమే.. మమ్మల్ని విడదీయడం ఎవరితరం కాదు అని మహిళలు తేల్చి చెప్పారు.

– రామాయంపేట, నవంబర్ 4